క్లుప్తంగా

ఎంపీఓకు ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు



తిరుపతిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఎంపీఓ తిరుపతిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ నవీన్‌కుమార్ 15 రోజులు సెలవుపై వెళ్లడంతో ఎంపీఓకు ఇన్‌చార్జి ఎంపీడీఓ బాధ్యతలు అప్పగిస్తు జెడ్పీసీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు.

నార్సింగిలో సామూహిక సీమంతాలు



బాలింతలకు పండ్లు అందజేస్తున్న ఎంపీపీ సబిత, సర్పంచ్ అశోక్

రామాయంపేట(మెదక్): అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నార్సింగి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతం జరిగింది. కార్యక్రమాన్ని ఎంపీపీ చిందం సబిత, సర్పంచ్ ఎర్రం అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గర్భంవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తోందన్నారు. అంగన్‌వాడీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



కూలీలతో మాట్లాడుతున్న ఈజీఎస్ ఏపీఓ సుధాకర్

పెద్దశంకరంపేట(మెదక్): ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉత్తులూర్‌లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు తమ హాజరును ఆన్‌లైన్‌లో ఎఫ్‌ఏల ద్వారాథ నమోదు చేయించుకోవాలన్నారు. పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో టీఏ, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.


నిధుల మంజూరుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

తూప్రాన్: మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రార్థనా స్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై పట్టణ మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ పట్టణ సమీపంలోని మైనార్టీల ప్రార్థనా స్థలం(ఈద్గా) విస్తరణకు రూ.20 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నిధులు విడుదలకు కృషి చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గడా మృత్యుంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మైనార్టీ నాయకులు బురాన్, అజార్, సమీర్, సత్తార్, హైమాద్, షకీల్, రహీం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు యూనిఫాం అందజేత



యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ రాజేందర్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న గ్రామ పంచాయతీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ చేశారు. బుధవారం ఒకొక్కరికి రెండు జతల యూనిఫాం, రేడియం జాకెట్‌ను సర్పంచ్ కాజీపేట రాజేందర్ అందజేశారు. వీటితోపాటు బూట్లు, ట్రాక్టర్ మైక్‌సెట్, పనిముట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాగౌడ్, గ్రామస్తులు విజయ్‌కుమార్, బాగులు, వనమాల రాజు, రాజశేఖర్, గొల్ల వెంకటయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మీవల్లే ప్రభుత్వ వైద్య వ్యవస్థ కుదేలు

మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, తెలంగాణ పీసీసీ ప్రతినిధి ఆంజనేయులుగౌడ్



సమస్యలపై డాక్టర్ చంద్రశేఖర్‌ను ప్రశ్నిస్తున్న మున్సిపల్ చైర్మన్, పీసీసీ ప్రతినిధి తదితరులు

నర్సాపూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్ట్‌లు పొందినవారితో చేతులు కలిపి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వ్యవస్థను పాడు చేస్తున్నారని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్‌ను స్థానిక మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ నిలదీశారు. కలెక్టర్ రాజర్షి షా బుధవారం నర్సాపూర్‌లో పర్యటిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఆ సమయంలో వారు అక్కడికి వచ్చి ఆసుపత్రి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందిస్తూ అన్నింటిని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్తకు చెప్పాలని సూచించారు. కలెక్టర్ వెళ్లిన తర్వాత డీసీహెచ్ఎస్‌ను నిలదీశారు. ప్రభుత్వ ఆసు పత్రులలో పారిశుధ్యం తదితర కాంట్రాక్టులు పొందిన వారితో మీరు చేతులు కలపడం వల్లే ఆసుపత్రుల వ్యవస్థ పాడైందని ఆరోపించారు. మీ వల్లే నర్సాపూర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందడం లేదన్నారు. ఆసుపత్రి స్థాయి వంద పడకల నుంచి 75 పడకలకు తగ్గిందని ధ్వజమెత్తారు. ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు ఉండటం లేదని, రో డ్డు ప్రమాదాల్లో గాయపడినవారు వైద్యంకోసం వస్తే సంగారెడ్డి, గాంధీ ఆసుపత్రులకు పంపడం నిత్యకృత్యమైందన్నారు. ఆసుపత్రిలో సరైన వసతు లు లేవని, రోగులు ప్రైవేటుగా వైద్య పరీక్షలు చేం యించుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్య సిబ్బందితో వైద్య సేవలు చేయించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఆరోపణలపై డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ స్పందిస్తూ ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు అందుబాటులో ఉంటున్నారని, వైద్యులు నిర్లక్షంగా వ్యవహరిస్తే తన దృష్టికి తెస్తే తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పా రు. కాంట్రాక్టు సిబ్బందికి సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాయకుల వెంట పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజేందర్, ఎరుకల యాదగిరి, ఆంజనేయులుగౌడ్, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న శివలీలలు నాటకం



శివలీలలు నాటక కళాకారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చండూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి శివలీలలు నాటకం ప్రదర్శించారు. కళాకారులు ఆద్యంతం తమ నటనతో రక్తికట్టించారు. నాటకాన్ని ప్రేక్షకులు చాలా శ్రద్ధగా తిలకించారు. ఈ సందర్భంగా శివలీల నాటక ప్రదర్శన నిర్వాహకుడు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సినిమాలు, టీవీలు, మొబైల్స్‌లో వచ్చే కార్యక్రమాలను మాత్రమే వీక్షిస్తూ నాటక ప్రదర్శన పట్ల ఆసక్తి చూపడంలేదన్నారు. శిలలీల నాటక ప్రదర్శనను చూసేందుకు గ్రామస్తులే కాకుండా గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తరలిరావడంతో సంతోషం ఉందన్నారు. శివలీలలు నాటకంలో ఉపసర్పంచ్ రాజ్‌కుమార్ సత్యవర్మరాజు పాత్రను పోషించారు. మిగిలిన కళాకారులు వెంకటేశం, నర్సింహులు, మహేశ్ తమ నటనతో వీక్షకులను ఆకట్టుకున్నారు.

బాలల సంరక్షణకు కృషి చేయాలి



చిన్నశంకరంపేటలో బాలిక సంరక్షణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): బాలల సంరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని చిన్నశంకరంపేట ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసీపీసీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బాలిక సంరక్షణకు చేపట్టిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, ఎస్ఐ సుభాష్‌గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొట్టాలలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నరహరి అధ్యక్షతన సమావేశం నిర్వహించి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా సర్పంచ్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్, సభ్యులుగా మరో 14 మంది ఉంటారని తెలిపారు. 22ఎన్ఆర్ఎస్55: కౌడిపల్లి: కొట్టాలలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శశికళ



చేగుంటలో ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. బుధవారం గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కమిటీ వేశారు. కన్వీనర్‌గా అంగన్‌వాడీ కార్యకర్త రేణుకను నియమించగా పోలీస్ సిబ్బంది, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డు మెంబర్, ఎస్ఎం సభ్యులు నియమితులయ్యారు. బాల కార్మికవ్యవస్థను నిర్మూలించడం, బడీడు పిల్లలను బడిలో చేర్పించడం, 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు పెళ్లి జరిగేలా గ్రామస్థాయి కమిటీ పర్యవేక్షిస్తుందని రేణుక తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, ఉపసర్పంచ్ సురేఖ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం కేలండర్ ఆవిష్కరణ



హెచ్‌ఆర్‌సీ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మహ్మద్ గౌస్, నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడు సాయిరెడ్డిగారి సాయిచరణ్ ఆధ్వర్యంలో చిలప్‌చెడ్ పోలీస్ స్టేషన్‌లో కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఎస్ఐ మహ్మద్‌గౌస్, పలువురు నాయకులు కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని చండూర్ గ్రామానికి చెందిన యువకుడు సాయిచరణ్ రెడ్డి రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడిగా నియమితులవడం హర్షణీయమన్నారు. ప్రజలకు ప్రాథమిక హక్కులు, న్యాయం, సేవలు తదితర వాటిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఏఎస్ఐ మిస్బావుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పెళ్లిరోజు వేడుకలు



మెదక్‌లో కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. కోదండ రామాలయంలో వారిపేరిట విశేష పూజ లు జరిపించారు. అనంతరం కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్లు ఆర్‌కె శ్రీనివాస్, వసంత్ రాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పూజలు

మెదక్ రూరల్: బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మ, దేవేందర్‌రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని మంబోజిపల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బీఆర్ఎస్‌వీ మెదక్ నియోజకవర్గం నాయకుడు గంజి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ నల్ల కృష్ణ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

సంగమేశ్వరాలయంలో బీఆర్ఎస్ నాయకుల పూజలు

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే పద్మ, దేవేందర్‌రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బీఆర్ఎస్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రుద్రారం గ్రామంలోని శ్రీకామేశ్వరీమాత సమేత సంగమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ మండల అధ్యక్షుడు లకోష్మరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, రుద్రారం సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



వెంకట్రావుపేటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెంకట్రావుపేటలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కంటి వెలుగు పేదలకు వరమన్నారు. ప్రజ లు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలతోపాటు అవసరమైనవారికి కంటి అద్దాల పంపిణీ, శస్త్రచికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, సర్పంచ్ నజియ ఉన్నీస, డాక్టర్ శ్రీ లక్ష్మీ, నాయకులు సలీం, కుత్బొద్దీన్, వార్డు సభ్యు లు దుర్గయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వెంకట్రావుపేట పాఠశాలకు గడి సమీపంలోని రెండెకరాల స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను హెచ్ఎం ప్రసాద్, గ్రామస్తులు కోరారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వికాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివాయి పల్లి, పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వి ద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ హర్ష, డాక్టర్ రజిని, డాక్టర్ స్వప్న, సిబ్బంది సంపూర్ణ, వెంకటేశం, లెక్చరర్లు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న వార్షికోత్సవాలు



మల్లన్నకు పూజలు నిర్వహిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ మల్లికార్జునస్వామి దేవాలయ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం యాదవ సంఘం, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఎల్లమ్మ కల్యాణం, బోనాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మల్లన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పురం మహేష్, సర్పంచ్ నత్తి మల్లేష్, ఎంపీటీసీ లావణ్య, పురం రవి, సర్పంచ్‌లు పూల అర్జున్, నాగభూషణం, ఇన్‌చార్జి ఉప సర్పంచ్ తుమ్మల రాజు, చంద్రయ్య, ఎల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలి

వెటర్నరీ ఏడీ డాక్టర్ తిరుపతి

రామాయంపేట(మెదక్): గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి ప్రారంభించారు. బుధవారం 1080 గొర్రెలు, 292 మేకలకు నట్టల నివారణ మందు వేశారు. ఈసీజన్‌లో మున్సిపాలిటీ పరిధిలోని రామాయంపేట, గుల్పర్తి, కోమటిపల్లి తండా, దామరచెరువు పంచాయతీ పరిధిలో జీవాలకు నట్టలనివారణ మందు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): జీవాలకు నట్టల నివారణ మందు వేసేందుకు గ్రామాల్లో పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని వరిగుంతం గ్రామంలో కొల్చారం పశువైద్యశాల ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేసే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని సర్పంచ్ ఉమారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య మాట్లాడారు. నట్టల నివారణ కార్యక్రమాన్ని గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మహిపాల్, పశుమిత్ర లక్ష్మీ, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహరావ్ దేశ్‌పాండే సేవలు అభినందనీయం

అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్



సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, నర్సింహరావ్

టేక్మాల్(మెదక్): మండలంలోని దాదాయిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ అడ్వకేట్ నర్సింహారావు దేశ్‌పాండే సేవలు అభినందనీయమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని చంద్రుతండా నుంచి ఎలకుర్తి పాఠశాలకు కాలినడకన వెళ్లే 18 మంది నిరుపేద విద్యార్థినులకు నర్సింహారావు అందజేసిన సైకిళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ నర్సింహారావ్ దేశ్‌పాండే విశాల హృదయంతో పేదలకు చేయూత అందించడం అభినందనీయమన్నారు. నర్సింహరావ్‌ను ఎమ్మె ల్యే, గ్రామస్తులు సన్మానించారు. అదేతండాకు చెందిన వసురం విద్యుదాఘాతానికి గురై మరణించాడు. పార్టీ సామూహిక సభ్యత్వ నమోదు తరపున రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టేక్మాల్ ఎంపీపీ చింత స్వప్నరవి, సర్పంచ్ స్రవంతి సర్దార్, ఉపసర్పంచ్ సునీత, ఎంపీటీసీ మోహన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు శ్వేతాచంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ విక్రంగౌడ్, అచ్చన్నపల్లి సర్పంచ్ కవి త అశోక్, నాయకులు సూర్య రాజా గౌడ్, గోపాల్, శ్రీనివాస్, పెద్దాపూర్ కృష్ణాగౌడ్, చందునాయక్, సుధాకర్, సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): స్వయం పాలన దినోత్సవాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ప్రాథమిక పాఠశాలలో స్వ యం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా శ్రీవర్ధన్, ఎంఈఓగా అవంతి, హెచ్‌ఎంగా ధనుష్ వ్యవహరించారు. స్వయం పాలన నిర్వహించిన విద్యార్థులను హెచ్ఎం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు రాఘవేందర్, ప్రత్యూష, ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి అభినందించారు.

నర్సాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవాలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. బుధవారం నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల 2లో స్వయం పాలన నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్యానాయక్ మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లాలునాయక్, ఉపాధ్యాయులు వాణిశ్రీ,, కెవిఆర్ నాయుడు, మోహన్‌రావు, సునీత, అస్రాసాహిన్, ఇంతియాజ్ అలీ ఖాన్, బుష్ర ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల పరిధిలోని బర్దిపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా రేణుక, డీఈవోగా శ్రీనాథ్, ఎంఈఓ గా అభిలాష్, ఉపాధ్యాయులుగా మమత, గోపిక, శ్రీకర్, వర్షిత్ శివలక్ష్మీ, శ్రీలేఖ, అనన్య, దీపిక, కృష్ణవేణి వ్యవహరించారు. కార్యక్రమాన్ని హెచ్ఎం నరసయ్య, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఎల్లుపేటలో..

మండలంలోని ఎల్లుపేటలో డీఈఓగా వరలక్ష్మీ, ఎంఈఓగా మహేశ్, హెచ్‌ఎంగా అఖిల, పీఈటీగా లాజర్, టీచర్‌లుగా యశ్వంత్, కీర్తన, వైష్ణవి, దివ్య, విగ్నేష్, వినీల్, శిరీష, సుమన్, బానుచందన్‌లు వ్యవహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్య, టీచర్‌లు శ్రవణ్, సాయిరెడ్డి, వాసవి, అలేఖ్య, ఎస్ఎంసీ చైర్మన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదక్ రూరల్: ఉమ్మడి మెదక్ మండలంలోని ఖాజీపల్లి, మక్తాభూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు రఫత్ సుల్తానా, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, చెదల్ భాస్కర్, నాగరాజు, వేణు, గోపాల్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, మల్లేశం, శేఖర్, సిద్ధిరాములు రజని, శ్వేత, రాములు ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 26న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

అల్లాదుర్గం(మెదక్): ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ, కురుమ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన ఆహ్వాన పత్రికను సంగారెడ్డి కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు పుష్పనగేశ్ బుధవారం అల్లాదుర్గంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా కొమురయ్య విగ్రహావిష్కరణ, సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలనను విజయవంతం చేయాలన్నారు. ఆహ్వాన పత్రిక విడుదల కార్యక్రమంలో అల్లాదుర్గం కురుమ సంఘం అధ్యక్షుడు విఠల్, టేక్మాల్ మండల అధ్యక్షుడు సత్తయ్య, పెద్దశంకరంపేట అధ్యక్షుడు దేవయ్య, టేక్మాల్ యూత్ అధ్యక్షుడు నవీన్ కురుమ, అల్లాదుర్గం యూత్ అధ్యక్షుడు నర్సింలు కురుమ, రేగోడ్ యూత్ అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ బీజేపీ కార్నర్ సమావేశం

పాపన్నపేట(మెదక్): బీజేపీ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తోంది. బుధవారం మండలంలోని మిన్‌పూర్ శక్తికేంద్రంలో బుధవారం ప్రజాగోస– బీజేపీ భరోసా కార్నర్ సమావేశం జరిగింది. సమావేశంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, మల్ల నారాయణ, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

◆ శివాజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేటలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం బుధవారం గ్రామయువకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీలకతంగా గ్రామ యువకులు పాల్గొన్నారు.

◆ పోచమ్మదేవి ఆలయానికి విరాళం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్‌లో నూతనంగా నిర్మించిన పోచమ్మదేవి ఆలయానికి టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి రూ.15 వేలు విరాళం అందచేశారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తుడు సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

◆ ముగిసిన పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

టేక్మాల్(మెదక్): మండలంలోని గొల్లగూడెం, టేక్మాల్ చౌరస్తాలో పోచమ్మ, నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గణపతిపూజ, యంత్ర స్థాపన, ప్రాణ ప్రతిష్ఠ తదితర పూజలు నిర్వహించారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ వేర్వేరుగా పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

◆ మెదక్‌లో ముస్లింల ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణానికి చెందిన ఖదీర్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ముస్లింలు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మెదక్ బస్‌డిపో నుంచి శివాజీ చౌక్ వరకు నిరసన ర్యాలీ తీశారు. పోలీసు కొట్టిన దెబ్బలతో మృతి చెందిన ఖదీర్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాలేద్, అస్గర్, జుబేర్, తాహేర్, ముజఫర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి భూమి తీసుకుంటాం

రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



గ్రామసభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి నుంచి భూమిని స్వాధీనం చేసుకొని అభివృద్ధి పనులకు కేటాయిస్తామని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతుల జోలికి వెళ్లమని స్పష్టంచేశారు. ప్రభుత్వ ఆదేశాలమేరకే కోమటిపల్లి గ్రామ శివారులోని 217 సర్వే నంబర్‌లో కబ్జాలో ఉన్నవారిని గుర్తించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ దారులనుంచి తాము భూమిని తీసుకుంటే ఇందుకుగాను మరోచోట ఆరు వందల గజాల స్థలం ఇస్తామని తహసీల్దార్ తెలిపారు. గ్రామసభలో తహసీల్దార్ మన్నాన్, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, కౌన్సిలర్ సుందర్‌సింగ్, ఆర్ఐ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.